క్లుప్తంగా

వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

టెక్కలి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మోదుగువలస గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి ఈఎన్‌టీ వైద్యుడు కె.కేశవరావు ఆధ్వర్యంలో గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో వి.ల్యూక్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

కోటబొమ్మాళి: స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రకాష్‌నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్తగా కోట నళిని నియామకమైంది. దీంతో ఆమెకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేతులమీదుగా శుక్రవారం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీవో హైమావతి, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కొత్తమ్మ తల్లి ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ బోయిన మాధవి, వార్డు సభ్యుడు దాసరి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత



తక్షణ సాయం అందజేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: మండలంలోని అమలపాడు గ్రామానికి చెందిన కర్ని తులసీరావు ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయనకు మంజూరైన వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలను ఆ కుటుంబానికి సర్పంచ్ దున్న రత్నం చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పోతనపల్లి లింగరాజు, సచివాలయ కన్వీనర్ బత్సల రాజు, పీఎంసీ చైర్మన్ కర్ని రమణ, వెల్ఫేర్ అసిస్టెంట్ వసంత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యే కీలకం



చినదోకులపాడులో ఎంఈవోను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు రూరల్: పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు పాఠశాల విద్యే కీలకమని ఎంఈవో తులసీరావు అన్నారు. మండలంలోని చినడోకులపాడు, చినవంక ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవాలకు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, ఆ దిశగా క్రమశిక్షణతో సాగాలని సూచించారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డి సరిత, ఎంపీటీసీ కొయిరి భాగ్యలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎంలు స్వర్ణలత, చొక్కర ధర్మారావు, సాన కృష్ణ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆపన్నహస్తం



ఆర్థిక సాయం అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

సోంపేట: పట్టణంలోని డాబా కాలనీలో కేన్సర్‌తో బాధపడుతున్న టి.నారాయణ కుటుంబానికి పట్టణానికి చెందిన వియ్ ఫర్ యూ సంస్థ ప్రతినిధులు ఆపన్న హస్తం అందించారు. శుక్రవారం రూ.10 వేలు ఆర్థిక సాయం అందించడంతో పాటు 5వ తరగతి చదువుతున్న వారి కుమార్తెకు సంస్థ ద్వారా దత్తత తీసుకుని విద్యాపరమైన సహాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గార రాజేష్, పూనా శ్రీకాంత్, సంఘ సభ్యులు టి.ధర్మరాజు, జోగారావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంపాట నేడు

సోంపేట: పట్టణంలోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్ ఆవరణలో డిప్యూటీ కమిషనర్, బ్యూరో విశాఖపట్నం ఉత్తర్వుల మేరకు ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాలకు శనివారం వేలంపాట నిర్వహించనున్నట్లు సీఐ టి.వెంకటప్పలనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు రూ.1000లు ధరావత్తు చెల్లించి, వేలంలో పాల్గొనాలని పేర్కొన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



మందస: శ్రీనివాసపురం గ్రామంలో...



వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి గ్రామంలో...

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'



టెక్కలి: బన్నువాడ గ్రామంలో స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు జోరుగా జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును తెలియజేస్తూ, స్టిక్కర్ అతికిస్తున్నారు. సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథుల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయన్ని తెలుసుకుంటున్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మారోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కోటబొమ్మాళి: పెద్దబమ్మిడి గ్రామంలో...



వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామంలో...



కోటబొమ్మాళి: కన్నేవలస గ్రామంలో...

గడప గడపలో సంతోషాలు



సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- పలు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం

సోంపేట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి గడపలో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలో బేసిరామచంద్రాపురం పంచాయతీ పరిధిలోని జేపీ కొత్తూరు, పద్మనాభపురం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్‌రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పార్టీ నాయకులు బుద్దాన శ్రీకృష్ణ, హైమావతి, పొందూరు గున్నయ్య, రమేష్, మోహన్, శ్రీను, బి.డిల్లీరావు, ఎల్.జానికిరాం పాల్గొన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న డీపీఎం నారాయణరావు

కవిటి: కొబ్బరి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సమీకృత వ్యవసాయ క్లస్టర్ విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని డీపీఎం నారాయణరావు అన్నారు. మండల కేంద్రంలో కొబ్బరి రైతు ఉత్పత్తిదారుల సంఘం, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సంఘం అధ్యక్షుడు బల్లెడ జయప్రకాష్ అధ్యక్షతన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిటి, ప్రగడపుట్టుగ, బెజ్జిపుట్టుగల్లో ఉన్న సంఘాల్లో తొలుత ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ క్లస్టర్ ఫార్మింగ్ విధానంపై సూచనలు చేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

కంచిలి: మండలంలోని పోలేరు సచివాలయం పరిధి గంగాధరపురం గ్రామానికి చెందిన నెయ్యిల పున్నాలు ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబానికి కంచిలి మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున రూ.5 వేల ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం, లడ్డు కేశవ్ పాత్రో, సచివాలయ కన్వీనర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



మందస: విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం



కంచిలి: విద్యార్థులను అభినందిస్తున్న ఎంపీపీ తదితరులు

మందస: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. దీంతో వీరిని ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు కళాశాలలో శుక్రవారం అభినందించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను వారి సమక్షంలో సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎల్.సోమేశ్వరరావు, బి.ప్రవీణ్‌కుమార్, ఎస్.నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: మండలంలోని ఎంఎస్‌పల్లి ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో సత్తాచాటారు. దీంతో విద్యార్థులకు కళాశాల ఆవరణలో శుక్రవారం అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, విద్యాశాఖాధికారి శివరాంప్రసాద్, ప్రిన్సిపాల్ మృత్యుంజయం, సర్పంచ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

కవిటి: మండలంలోని బొరివంక సబ్‌స్టేషన్ పరిధిలోని మాణిక్యపురం, బల్లిపుట్టుగ, కుసుంపురం, వరక గ్రామ పంచాయతీల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కవిటి ట్రాన్స్‌కో ఇంజినీర్ ఎం.నేతాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సోంపేట, కవిటి–ఈదుపురం రహదారిలో రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చివేసే ప్రక్రియ చేపడుతున్న దృష్ట్యా, అత్యవసర పరిస్థితిలో అవసరమైతే 33 కేవీలైన్ సరఫరా ఆపాల్సి వస్తే బొరివంక ఫీడర్‌లోని అన్ని గ్రామాలకు సరఫరా నిలుపుదల ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

శరవేగంగా అభివృద్ధి పనులు



మాజీ ఎంపీ కణితి విశ్వనాథం మృతికి నివాళులర్పిస్తున్న సభ్యులు

- మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు
- సజావుగా మున్సిపల్ సమావేశం
- కణితి మృతికి సంతాపం

పలాస: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో గతంలో ఎన్నడూ లేనంతగా శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు తెలియజేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బళ్ల గిరిబాబు అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశం ప్రారంభమవ్వగానే 17వ వార్డు కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం మృతికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా, సభ ఏకగ్రీవంగా ఆమోదిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పలాస–కాశీబుగ్గ పట్టణానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సమావేశంలో పలు సమస్యలపై కౌన్సిలర్లు అభిప్రాయాలను తెలియజేశారు. రెండో వార్డుకు చెందిన బడగల సుజాత మాట్లాడుతూ రెండేళ్లుగా వార్డులో సమస్యలను చెబుతున్నప్పటికీ, పరిష్కారం అవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 31వ వార్డు కౌన్సిలర్ జోగి సతీష్ మాట్లాడుతూ తాగునీరు, మురికి కాలువలు, రోడ్లు వంటి సమస్యలున్నాయన్నారు. 19వ వార్డు కౌన్సిలర్ శిస్టు బృందావతి మాట్లాడుతూ వార్డులో అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. కౌన్సిలర్లు గురిటి సూర్యనారాయణ, డొక్కరి తులసి, జోగి మల్లి, దువ్వాడ శ్రీకాంత్, బోర చంద్రకళ తదితరులు మాట్లాడుతూ వార్డుల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దుర్గాశంకర్ పండా మాట్లాడుతూ వీధి దీపాలు వేయాలని, కాశీబుగ్గ శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని కోరారు. బమ్మిడి సంతోష్‌కుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియాకు ఏడాదికి రూ.6 లక్షలు ఇవ్వడానికి బదులు, మున్సిపాలిటీ తరుపున పబ్లిక్ స్థలాల్లో టీవీలు పెట్టి ప్రసారాలు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అందుకు అధికారులు ఆమోదించారు. కౌన్సిలర్ వజ్జ బాబూరావు మాట్లాడుతూ ఎస్ఆర్ కాంప్లెక్సు వద్ద రోడ్డుకు అడ్డంగా పెద్ద రంధ్రం ఉందని, వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బోర కృష్ణారావు, మీసాల సురేష్‌కుమార్, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు, సోమేషు, మున్సిపల్ కమిషనర్ జి.సీతారామ్మూర్తి పాల్గొన్నారు.

'పనులపై పర్యవేక్షణ అవసరం'

టెక్కలి: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి ఇంటికీ మంచినీరు అందజేయాలనే ఆలోచనతో జల్ జీవన్ మిషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, అయితే ఈ పనులపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ అవసరమని మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, లింగాలవలస సర్పంచ్ సంపతిరావు లక్ష్మి, ఎంపీటీసీ జి.శ్రీలతలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లింగాలవలస పంచాయతీలో అధ్వానంగా పనులు చేస్తున్నారని, దీనిపై సంబంధిత కాంట్రాక్టర్‌ను అడితే సక్రమంగా స్పందించడం లేదన్నారు. అధికారులు పూర్తిగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకుండా ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి



సంతబొమ్మాళి: మత్స్యకారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- పలు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం

సంతబొమ్మాళి: మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎం.మరువాడ, చిన్న మరువాడ, డి.మరువాడ గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూలపేట పోర్టుతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. మత్స్యకారులకు సబ్సిడీపై వలలు, బోట్లు, డీజిల్ అందిస్తున్నామని తెలియజేశారు. మత్స్యకారుల కోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం బోట్ రెన్యూవల్ పత్రాలను మత్స్యకారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు భీమారావు, సురాడ జోగారావు, గంట ఈశ్వరరావు, సూరాడ రాజారావు, ఎం.అప్పారావు, పి.శ్రీనివాస్‌రెడ్డి, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భావనపాడు పోర్టుతో యువతకు మేలు

నందిగాం: భావనపాడు పోర్టుతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగి మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని దిమిలాడలో ఎంపీడీవో హెచ్‌వీ రమణమూర్తి అధ్యక్షతన సర్పంచ్ బొంగి హనుమంతురావు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వాడ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తెలుసుకొని, పరిష్కరించడమే గడప గడపకూ మన ప్రభుత్వం ఉద్దేశమన్నారు. వైఎస్సార్‌సీపీప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటికీ మేలు జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక టెక్కలి నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ.1,026 కోట్లు, అందులో నందిగాం మండలానికి సుమారు రూ.200 కోట్లు సంక్షేమ పథకాలు ద్వారా అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు బాలకమధుసూదనరావు, కింతల ధర్మారావు, యర్ర చక్రవర్తి, జద్యాడ జయరాం, మాదిన గోపాలకృష్ణ, తమిరె బలరాం, పోలాకి మోహనరావు, కణితి నారాయణమూర్తి, అట్టాడ శ్రీనివాసరావు, తమిరె ఫాల్గుణరావు, పొందల లక్ష్మణరావు, బొంగి మోహనరావు, సైలాడ లావన్న, బాలరాజు, మడపాల తిరుపతిరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

గ్రోయిన్ పనులు ప్రారంభం



గ్రోయిన్ పనులు జరుగుతున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: తిత్లీ తుపాన్‌కు కొట్టుకుపోయిన కేశుపురం గ్రోయిన్ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఎంపీ రామ్మోహన్‌నాయుడు పలుమార్లు గ్రోయిన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మభ్యపెట్టారే తప్పా కార్యరూపం దాల్చలేదు. అయితే ఎట్టకేలకు వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ చొరవతో గ్రోయిన్ పనులకు కలెక్టర్ రూ.28 లక్షలు మంజూరు చేశారు. దీంతో కేశుపురం సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు సుగ్గ గోపాల్‌రెడ్డిలు శుక్రవారం గ్రోయిన్ నిర్మాణం, మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. ఫలితంగా ఖరీఫ్ సీజన్‌లో తమ పంటలకు సాగునీటి కష్టాలు తీరనున్నాయని స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

దేవదాయశాఖ అధికారులతో సమీక్ష



అధికారులతో మాట్లాడుతున్న పిరియా విజయ

కవిటి: మండలంలోని బల్లిపుట్టుగలో ఉన్న తమ స్వగృహంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ దేవదాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని దేవాలయాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కవిటి మండలం కొత్తపాలెం రామాలయానికి రూ.10 లక్షలు, జి.బెలగాం శివాలయానికి రూ.10 లక్షలు, ఇచ్ఛాపురం మండలం ఈదుపురం రామాలయానికి రూ.10 లక్షలు, బొడ్డబడ రామాలయానికి రూ.10 లక్షలు వచ్చాయని, ఆ మేరకు పనులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు, పినింటి జయరావు, దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాద్, ఇంజినీర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని డీలర్లపై చర్యలు



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్

కోటబొమ్మాళి: జిల్లాలో నిబంధనలు పాటించకుండా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్ముతున్న డీలర్లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్ హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టెక్కలి, నరసన్నపేట డివిజన్లలోని డీలర్లు, దుకాణదారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. రైతులను మోసం చేసి అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, ఆయా దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు చేపడతామన్నారు. ప్రతీ దుకాణదారుడు ప్రభుత్వ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టెక్కలి వ్యవసాయశాఖ ఏడీ బీవీ తిరుమలరావు, నరసన్నపేట ఏడీ కె.రవీంద్రభారతి, ఏవో గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రతిష్ట



పేరాడ తిలక్ తదితరులను సన్మానిస్తున్న స్థానికులు

కోటబొమ్మాళి: మండలంలోని పెద్దబమ్మిడి గ్రామంలో చెవిటమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి, నందిగాం ఎంపీపీ ఎస్.శ్రీరామమూర్తి, సర్పంచ్‌లు మెండ తాత, నూక సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

సామాజిక తనిఖీపై శిక్షణ



మాట్లాడుతున్న ఎంఈవో అప్పారావు

ఇచ్ఛాపురం రూరల్: పాఠశాలల్లో నిర్వహిస్తున్న అనేక రకాల కార్యక్రమాల అమలు తీరు, నిర్వహణ తీరుపై సామాజిక తనిఖీలు నిర్వహించేందుకు హెచ్‌ఎంలు, పేరెంట్స్ కమిటీలకు స్థానిక మహిళా సమాఖ్య భవనంలో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈవో కురమాన అప్పారావు మాట్లాడుతూ తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణ, బాలల హక్కులు, ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం–2009, ప్రజల భాగస్వామ్యం, స్థానిక సంస్థల తోడ్పాటు, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, అమలు పరుస్తున్న వివిధ పథకాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రీసోర్స్ పర్సన్‌గా చలపతిరావు వ్యవహరించారు.

మండల కేంద్రానికి పాఠ్య పుస్తకాలు

ఇచ్ఛాపురం: మండల కేంద్రానికి 1వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చెందిన పాఠ్య పుస్తకాలు వచ్చాయని ఎంఈవో కురమాన అప్పారావు శుక్రవారం తెలియజేశారు. 2023–24 సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న తెలుగు, ఇంగ్లిష్ మీడియంలకు సంబంధించి 31,123 పాఠ్య పుస్తకాలు వచ్చాయని పేర్కొన్నారు. వీటిని జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్‌లో భద్రపరిచినట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

కంచిలి: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని రైతు సాధికార సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి, వ్యవసాయాధికారి ధనుంజయరావు అన్నారు. మండలంలోని అంపురం పంచాయతీలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ శుక్రవారం చేపట్టారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో వీఏఏ మౌనిక, ఉప సర్పంచ్ కేశవరావు, గ్రామస్తులు శ్రీనివాస్, కేశవరావు, శివానంద తదితరులు పాల్గొన్నారు.